# All India Road Transport Workers' Federation

P. Ramamurty Bhawan, Plot No.-20, M.B. Road, Pushp Vihar, Sector 6, Family Court Lane,
Saket, New Delhi-110017, INDIA, E Mail: airtwf.delhi@gmail.com, Website: www.airtwf.org

President: Nepaldev Bhattacharjee, Ex-M.P
General Secretary: R. Lakshmaiah

Working President: K.K. Divakaran, Ex-M.L.A.
Treasurer: C. K. Harikrishnan

**ప్రచురణ కొరకు:** **తేదీ: 25-04-2025**

ట్రక్ డ్రైవర్లు రోజుకు 13-14 గంటలు పనిచేస్తున్నారనే వాస్తవాన్ని అంగీకరించినందుకు గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. ట్రక్ డ్రైవర్లకు పని గంటలపై చట్టం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది అని కూడా మంత్రిగారు చెప్పారు. ఢిల్లీలో 24-04-2025న ENCAP & IRTE నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేసినట్లు పత్రికల్లో వార్త వచ్చింది.

వాస్తవానికి, నేషనల్ పర్మిట్ వాహనాల ట్రక్ డ్రైవర్లు రోజుకు 13-14 గంటలు కాదు రోజుల తరబడి పనిచేస్తున్నారు. అయితే ఇంతకు ముందు నేషనల్ పర్మిట్ ట్రక్కుల్లో ఇద్దరు డ్రైవర్లను నియమించాలనే నిబంధన ఉండటం ఉంది. దానిని మంత్రి శ్రీ. నితిన్ గడ్కరీ మరియు ప్రభుత్వం రద్దు చేయటం విచారకరం.

ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ 08.00 గంటల కంటే ఎక్కువ పని చేయకూడదని మోటారు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్-1961 స్పష్టంగా నిర్దేశిస్తుంది. ఈ నేపథ్యంలో లారీ డ్రైవర్ల పని వేళలపై మరో చట్టం చేయాల్సిన అవసరం లేదు.

ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. 4 కోడ్‌లలో ఒకటి "ది ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్". అలా చేయడం ద్వారా M.T.W. చట్టం రద్దు చేయబడింది. పని గంటల నిర్ణయం ప్రభుత్వ విచక్షణకు వదిలివేయబడింది. అన్ని ప్రమాదకరమైన చర్యలు తీసుకున్న ప్రభుత్వమే మరల డ్రైవర్ పని గంటల గురించి మాట్లాడటం డ్రైవర్ల ను మోసం చేయడం తప్ప మరొకటి కాదు.

అంతకుముందు ఒక సమావేశంలో రవాణా మంత్రి శ్రీ. నితిన్ గట్కరి గారు మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లను, సంబంధిత ఇంజనీర్లను కూడా జైలుకు పంపాలని అన్నారు. ఇప్పటి వరకు ఏదీ కార్యరూపం దాల్చలేదు. లోపభూయిష్టంగా నిర్మాణం జరిగిన రోడ్లను నేటికీ సరిచేయలేదు.

మంత్రి గారు నిజంగా తన మాటలకు కట్టుబడి ఉంటే, మొదట తమ ప్రభుత్వం చేసిన పై తప్పిదాలను సరిదిద్దడానికి తగిన చర్యలను ప్రారంభించాలి. తర్వాత తన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. అప్పుడే డ్రైవర్లు మరియు రోడ్డు రవాణా రంగంలోని వాటాదారులందరిలో విశ్వాసం ఏర్పడుతుంది.

R. Laxmaiah

(R.LAKSHMAIAH)
ప్రధాన కార్యదర్శి